తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

సోమవారం 31 మార్చి 2025 | పేజీలు : 8

Follow :



# రంజాన్ పండుగ విశిష్టత



2



## నిధుల విడుదలలో.. బీసీలకు మొండి‘చెయ్యే’నా!

### కళ్యాణ లక్ష్మి చెక్కుల విడుదలలో తీవ్ర జాప్యం

### సంవత్సర కాలం నుండి ఎదురుచూస్తున్న ఈ బీసీ లబ్ధిదారులు

**మర్రిగూడ, మార్చి 30(జనంసాక్షి)**

ప్రభుత్వం నుండి విడుదలయ్యే కళ్యాణ లక్ష్మి చెక్కులకు గ్రహణం పట్టుకుంది, నిధుల కేటాయించడంలో ప్రభుత్వం తీవ్రంగా నిర్లక్ష్యం జరుగుతుంది,మునుగోడు నియోజకవర్గంలో సంవత్సర కాలం నుండి ఈబీసీ లబ్ధిదారులు కళ్యాణ లక్ష్మి చెక్కుల కోసం ఎదురుచూస్తున్నారు,ఒక మర్రిగూడ మండలం లోనే ఈబీసీ 16, బిసి 20 మంది లబ్ధిదారులు ఉన్నట్లు అంచనా, మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా వందల సంఖ్యలో లబ్ధిదారులున్నట్లు అంచనా, పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ప్రభుత్వం అందించే ఆర్థిక చేయూత అవసరాలకు అందకుండా తీవ్రంగా జాప్యం జరుగుతుంది, పేద మధ్యతరగతి కుటుంబాల అవసరానికి ఉపయోగపడవలసిన డబ్బులు కాస్త సమయానికి రాక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు,



పి.ఏ.పల్లి మండలం మాజీ జడ్పిటిసి తేర గోవర్ధన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పి.ఏ.పల్లి మాజీ ఎంపీపీలు తేర సత్యనారాయణరెడ్డి,వంగాల ప్రతాప్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,సూర్య హాస్పిటల్ ఎండి డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి లు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి@పి.ఏ.పల్లి



పి.ఏ.పల్లి మండల కేంద్రంలో ఉగాది సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, సూర్య హాస్పిటల్ ఎండి డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి గ్రామస్తులు అందరికీ పంపిణీ చేసి,మండల ప్రజల అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

జనంసాక్షి@పి.ఏ.పల్లి

## డాబా మీద నుంచి కింద పడి వ్యక్తి మృతి

**గుండాల, మార్చి 30(జనం సాక్షి)**



గుండాల మండలంలోని మామకన్ను ఆశ్రమ పాఠశాల భవనం పై నుంచి పడి ఓ డైలివేజ్ వర్కర్ మృతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. ఆళ్లపల్లి ఎస్సై రతీష్ తెలిపిన వివవరాల ప్రకారం మండలంలోని కాచనపల్లి గ్రామానికి చెందిన పూనెం సతీష్(30) అనే వ్యక్తి మామకన్ను ఆశ్రమ పాఠశాలలో డైలివేజ్ వర్కర్ గా పని చేస్తున్నాడు. కాగా శనివారం వంట పనులు ముగించుకుని తన ఇంటికి( హాస్టల్లోని క్వార్టర్ ఫస్ట్ ఫ్లోర్) వెళ్లాడు రాత్రి 10 గంటల సమయంలో బయటకు రాగా కాలు జారి పిట్టగోడ పై నుంచి కిందపడ్డాడు వెంటనే గమనించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు 108కు సమాచారం అందించారు. 108 అంబులెన్స్లో గుండాల ఆసుపత్రికి తీసుకుని వస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. ఆళ్లపల్లి ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందు తరలించి, అనంతర కుటుంబ సభ్యులకు అప్పగించారు. అయితే మృతుడు అప్పుడప్పుడు మద్యం సేవిస్తాడని, కంటిచూపు కూడా సరిగా లేకపోవడంతో ఈ ప్రమాదం జరిగిఉంటుందని స్థానికులు వాపోతున్నారు. ఉగాది పండుగ రోజున సతీష్ మృతితో కుటుంబంలో, కాచనపల్లిలో తీవ్ర విషాదం అలుముకుంది. ఆసుపత్రిలో ఉన్న మృతదేహం వద్ద రాత్రి నుంచి తెల్లవారే వరకు హాస్టల్ సిబ్బంది ఎవరూ అందుబాటులో లేరని కుటుంబ సభ్యులు ఆరోపించారు.

పి.ఏ.పల్లి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ విశ్వవసు నామ సంవత్సరం చైత్రమాసం,వసంత ఋతువు,ఉత్తరాయం ఉగాది పర్వదినం శుక్ల పాద్యమి సందర్భంగా పి.ఏ.పల్లి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో వేద పండితులు చేత పంచాంగ శ్రవణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూర్య హాస్పటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ తేర సత్యనారాయణ రెడ్డి,మాజీ సర్పంచ్ గొర్ల సైదమ్మ శ్రీనివాస్,గణపురం శంకర్,బోల్లిగొర్ల కొండల్, వంగాల శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.





## గోండ్రియల గ్రామ ప్రజలకు ఉపాధ్యాయుడు ఉగాది పచ్చడి పంపిణీ

**కోదాడ,జనంసాక్షి:**

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం గోండియాల గ్రామంలో విశ్వా వసు నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయుడు మెటికల నాగేశ్వరరావు గ్రామ ప్రజలకు ఉగాది పచ్చడి పంచడం జరిగింది.ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మాట్లాడుతూ కులాలకు మతాలకు అతీతంగా ఉగాది పండుగను మన దేశమంతటా ఆరు రుచుల సమన్వయంతో చేసిన ఉగాది పచ్చడి లా అందరూ కలిసిమెలిసి ఉండాలని కొత్త సంవత్సరంలో అందరికీ ఆరోగ్యంతో పాటు ఐశ్వర్యాలు సమకూరాలని కోరుకోవడం జరిగింది.ఉగాది పచ్చడి పంచిన ఉపాధ్యాయుడిని గ్రామంలోని పలువురు అభినందించారు.



## ఘనంగా ఉగాది వేడుకలు

ఆత్మకూరు ఎస్..

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. పలు ఆలయాల్లో పూజలు పంచాంగ శ్రవణా లను నిర్వహించారు. తెలుగు సంవత్సరం చైత్రమాసం ప్రారంభం సందర్భంగా గ్రామాల్లో ఉగాది వేడుకలు అత్యంత ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. వేద బ్రాహ్మణులు ఈ ఏడాది ప్రజలకు జరిగే శుభ సూచికలను పంచాంగ శ్రవణాల ద్వారా వివరించారు. ఆత్మకూరులో శ్రీ రంగాచారి ఆచార్యులు పాతర్లపాడులో శ్రవణ్ కుమార్ పౌరోహితులు, గ్రామంలోని ఆలయంలో పంచాంగాన్ని వివరించారు. ప్రజలు మామిడి తోరణాలతో ఇళ్లను అలంకరించుకుని షడ్రుచులు కల ఉగాది పచ్చడి పిండి వంటలు చేసుకొని ఘనంగా పండుగ వేడుకలు జరుపుకున్నారు.

# రంజాన్ పండుగ విశిష్టత

## ముస్లిం ఎందుకు జరుపుకుంటారో తెలుసా?



ఇస్లాం మతాన్ని అనుసరించే ముస్లింలు జరుపుకునే ప్రధాన పండుగల్లో రంజాన్ (ఈదుల్ ఫిత్ర్?)కు అత్యంత ప్రాముఖ్యత ఉంది. ఈ పండుగను 'రమదాన్', 'ఈద్ ఉల్ ఫిత్ర' అని కూడా అంటారు. రంజాన్ అనేది ఒక మాసం పేరు. ముస్లింలు ఈ మాసాన్ని ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారు. నేటి నుంచి రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న సందర్భంగా రంజాన్ పండుగ ప్రాముఖ్యత తెలుసుకుందాం.

ఇస్లామిక్ మతస్థులు చాంద్రమాన క్యాలెండర్‌ను అనుసరిస్తారు. దీని ప్రకారం రంజాన్ తొమ్మిదో నెల. అది కూడా నెలవంక దర్శనం తర్వాతే ప్రారంభమవుతుంది. ఈ నెలలో ప్రతిరోజూ సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉంటారు. దీన్ని 'రోజా' అని పిలుస్తారు. ఆహారం, పానీయం అన్నింటికీ దూరంగా ఉంటారు. ఇక ఈ ఉపవాస దీక్షను మూడు అష్రాలుగా విభజించారు. తొలి పది రోజుల ఉపవాస కాలాన్ని రహ్మత్ అని, రెండోసారి వచ్చే 10 రోజుల కాలాన్ని బర్కత్ అని, చివరి 10 రోజుల్లో వచ్చే ఉపవాస కాలాన్ని మగ్ఫిరత్ అని అంటారు. ఖర్జూరాలను తిని ఉపవాసాలను విరమించుకుంటారు. మహమ్మద్ ప్రవక్త తన ఉపవాసం విరమించడానికి ఖర్జూరాలనే తినేవారని చెప్పుకుంటారు. ఈ పవిత్ర ఉపవాసాలు ముగింపు రోజే 'రంజాన్? పండుగ'ను జరుపుకుంటారు. అది కూడా నెలవంక దర్శనం తర్వాతే ముగిస్తారు.

ముస్లింల మత గ్రంథమైన 'ఖురాన్' ఈ మాసంలోనే ఆవిర్భవించిందని చెప్పుకుంటారు. అందుకే రంజాన్ మాసాన్ని ముస్లింలు అత్యంత పవిత్ర మాసంగా భావిస్తారు. సమస్త మానవాళికి మార్గనిర్దేశంగా ఖురాన్ గ్రంథాన్ని అందించినందుకు కృతజ్ఞతతో ముస్లింలు నెలరోజులు విధిగా ఉపవాసాలు ఆచరిస్తారు. దానధర్మాలు చేస్తారు. స్వీయ నియంత్రణ, క్రమశిక్షణ అలవడేందుకు ఈ ఉపవాస దీక్షలు చేపడుతారు. ఇస్లాంలో ఉపవాసాలు రెండవ శకంలో ప్రారంభమైనట్టు తెలుస్తోంది. రంజాన్ పండుగ ఆయా దేశాల్లో కనిపించే నెలవంక దర్శనంపై ఆధారపడి ఉంటుంది. ఈ నెలలో చనిపోతే నేరుగా స్వర్గానికి చేరుతారని, నరకపు ద్వారాలు మూసి ఉంటాయని ముస్లింలు నమ్ముతారు.

### ఈద్-ఉల్-ఫితర్

అన్నది ప్రపంచవ్యాప్తంగా ముస్లిములు జరుపుకునే ముఖ్యమైన పండుగ. ఇది ముస్లింలు పవిత్ర ఉపవాసాలతో గడిపే రంజాన్ నెలకు ముగింపు రోజు. ఈ మతపరమైన పండుగ ముస్లింలు ఉపవాసం ఉండడానికి వీల్లేని షవ్వల్ మాసంలో మొదటి రోజు, అంతేకాక ఏకైక రోజు కూడా. 29 లేక 30 రోజుల పాటు ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఉపవాసాలతో గడిపే రంజాన్ నెల ముగింపుగా దీన్ని జరుపుకుంటారు. దాంతో ఈద్ షవ్వల్ మాసం తొలిరోజు అవుతుంది. చాంద్రమాన హిజ్రీ నెల తేదీలు స్థానికంగా చంద్రోదయంపై ఆధారపడివుండడంతో, స్థానిక మతాధిపతులు నెలవంక కనిపించడంపై ఈ పండుగను ప్రకటిస్తారు. దాంతో ఈద్-ఉల్-ఫితర్ ప్రాంతాలవారీగా వేర్వేరు రోజుల్లో జరుపుకుంటూంటారు.

ఈద్-ఉల్-ఫితర్ నాడు రెండు రకాహ్‌లు అనే విభాగాలతో కూడిన ఒక ప్రత్యేకమైన సలాత్ (ఇస్లామీయ ప్రార్థన) చేస్తారు. సాధారణంగా బహిరంగ స్థలంలో కానీ, భారీ హాలులో కానీ ఈ ప్రార్థన చేస్తారు. ఈ ప్రార్థనను కేవలం సమూహంగానే (జమాత్) చేయాలి. దీనిలో సాధారణ ప్రార్థనకన్నా అదనంగా ఆరు తక్బీర్‌లు (చేతులు చెవుల వరకు ఎత్తి అల్లాహు అక్బర్ (దేవుడు గొప్పవాడు అని అర్థం) అని పలకడం) ఉంటాయి, సున్నీ ఇస్లాంలోని హనీఫీ విధానంలో మూడు తక్బీర్‌లు మొదటి రకాహ్‌కు ముందు, మిగిలిన మూడు రెండవ రకాహ్‌లోనూ ఉంటాయి. ఇతర సున్నీ విధానాల్లో సాధారణంగా 12 తక్బీర్లు ఉంటాయి, మొదట ఏడు, రెండవ రకాహ్ ప్రారంభించడానికి ముందు మరో ఐదు ఉంటాయి. ఈ ఈద్-ఉల్-ఫితర్ సలాత్ అన్నది ఫర్ద్ (తప్పనిసరి), ముస్తహాబ్ (గట్టిగా సూచిచదగ్గది) లేక మన్‌దూబ్ (చేయదగ్గది) అన్న మూడు పద్ధతుల్లో ఉంటుంది.

రంజాన్ చివరిరోజు వరకూ ఉపవాసాలు చేయాలనీ, ఈద్ ప్రార్థనలు నిర్వహించేలోపుగా జకాత్ అల్-ఫితర్‌గా పేర్కొనే దానధర్మాలు చేయాలని అల్లా తమను ఖురాన్ ద్వారా శాసించాడని ముస్లిములు నమ్ముతారు.

సమయంసంప్రదాయికంగా ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ మాసంలోని 29వ రోజున సూర్యాస్తమయానంతరం నెలవంక మొట్టమొదట కనిపించిన సమయం నుంచి ప్రారంభమవుతుంది. ఒకవేళ రంజాన్ మాసపు 29వ తేదీన మబ్బులు అడ్డుపడడం వల్ల కానీ, చంద్రోదయ సమయంలో కూడా పశ్చిమాకాశం ఇంకా ప్రకాశవంతంగా ఉండడం వల్ల కానీ సూర్యాస్తమయం అయిన వెంటనే నెలవంక కనిపించకుంటే ఈద్-ఉల్-ఫితర్ ఆపై వచ్చేరోజున జరుపుకుంటారు.

### చరిత్ర

ఈద్-ఉల్-ఫితర్‌ను ఇస్లాం ప్రవక్త ముహమ్మద్ ప్రారంభించాడు. ముస్లిములు పవిత్ర ఉపవాసాలతో గడిపే రంజాన్ మాసం ముగిశాకా షవ్వల్ నెల మొదటి రోజున ఈద్-ఉల్-ఫితర్ జరుపుకుంటారు. %ళ4ఠ

కొన్ని సంప్రదాయాల ప్రకారం, ఈ పండుగలు ముహమ్మద్ మక్కా నుంచి వలస వెళ్ళాకా మదీనాలో ఉండగా ప్రారంభమయ్యాయి. అనస్ చెప్పేదాని ప్రకారం:

ప్రవక్త మదీనా చేరుకున్నాకా, ప్రజలు ఉల్లాసం కోసం, సేదదీరడానికి రెండు ప్రత్యేకమైన రోజుల్లో వేడుక చేసుకుంటున్నట్టు గ్రహించాడు. అతను ఈ పండుగల గురించి తెలుసుకోవడానికి ప్రశ్నించాడు, వారు ఈ రోజులు సరదా, విశ్రాంతి వంటివి పొందేందుకు సందర్భాలని చెప్పారు. అందుకు ప్రవక్త వారికి బదులిస్తూ- భగవంతుడు వీటి బదులు, ఇంతకన్నా మెరుగైన రెండు (పండుగ) రోజులు: ఈద్-ఉల్-ఫితర్, ఈద్-ఉల్-అదా నిర్ణయించాడని చెప్పాడు.

ముస్లిములకు ఈదుల్ ఫితర్, ఈదల్ అదా పండుగలు రెండూ అల్లాకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ గుర్తుచేసుకోవడానికి, పేదలకు సహాయం అందించడానికి సందర్భాలు.

### ఆచార వ్యవహారాలు

ఈద్-ఉల్-ఫితర్‌ను ఒకరోజు కానీ, రెండు రోజులు కానీ, మూడురోజుల పాటు కానీ జరుపుకుంటారు. పండుగ పూట సాధారణంగా శుభాకాంక్షలు ఈద్ ముబారక్ అని కానీ, ఈద్ సఇద్ అని కానీ అరబిక్‌లో చెప్పుకుంటారు. పలు దేశాల్లో వారి వారి స్థానిక భాషల్లోనూ ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు చెప్పుకుంటారు- ఉదాహరణకు టర్కీలోబయ్‌రమినిజ్ కుత్లుఒల్సన్ (మీ పండుగ దివ్యంగా ఉండాలి) అని శు భాకాంక్షలు చెప్పుకుంటూంటారు. ముస్లిములు తమ మధ్య ఉన్న విభేదాలు, వివాదాలు మరచిపోవడానికి, ఆ ఏడాదిలో ఏర్పడ్డ కక్షలూ కార్పణ్యాలు మరిచిపోయి ఒకరినొకరు క్షమించుకోవడానికి ఈద్-ఉల్-ఫితర్ను ఒక అవకాశంగా తీసుకోవాలని సంప్రదాయం ప్రోత్సహిస్తోంది.

మతాన్ని అనుసరించే ముస్లింలు సాధారణంగా ఉదయాన్నే సూర్యోదయానికి ముందు లేచి సలాతుల్ ఫజ్ర్ (సూర్యోదయానికి ముందు ప్రార్థనలు) చేసి, కాలకృత్యాలు, స్నానం అనంతరం కొత్త బట్టలు కానీ, ఉన్నంతలో మంచి బట్టలు కానీ ధరిస్తారు, అత్తరు చల్లుకుంటారు. %ళ6ఠ% ఈద్ నాడు ఉపవాసం ఉండడం నిషిద్ధం (హరామ్). దీన్ని గుర్తిస్తూండేలా చిన్న తీపి పదార్థంతో (ఖర్జూర పండు శ్రేష్ఠం) బ్రేక్‌ఫాస్ట్ చేసి మరీ సలాత్ అనే ఈద్ ప్రార్థనలకు బయలుదేరాలి.

ఈద్ ప్రార్థనలు చేయడానికి ముందు పేదలకు ధనసహాయం చేయడం ఈద్-ఉల్-ఫితర్ నాడు తప్పనిసరి, దీన్నే అరబిక్‌లో జకాత్-ఉల్-ఫితర్ అంటారు. %ళ7ఠ% సంతోషాన్ని వ్యక్తంచేయడం, సాధ్యమైనంత దానధర్మాలు చేయడం, స్థానిక మసీదులో ఫజ్ర్ ప్రార్థనలు చేయడం, సలాత్ అన్న ప్రత్యేక ప్రార్థనలకు వెళ్ళడం, ఒక బహిరంగ ప్రదేశంలో తక్బీరాత్ చదవడం, ప్రార్థనలకు వెళ్ళేప్పుడు ఏ వాహనాలూ వాడకుండా నడిచే వెళ్ళడం వంటివి ఈద్-ఉల్-ఫితర్ నాడు పాటించాల్సిన కొన్ని సాధారణమైన ఆచారాలు. బహిరంగ ప్రదేశంలో కానీ, ప్రార్థనా స్థలంలో కానీ సలాత్ చేసేప్పుడు మసీదులో వర్తించే నియమాలే వర్తిస్తాయి. అల్లాను వ్యక్తం చేసే ఖురాన్ వచనాలు, ప్రార్థనా సందేశాలు తప్ప మరేమీ పలుకకూడదు, ఈద్ సలాత్ చేయడానికి ముందు, తర్వాత ఇమామ్ ప్రసంగ సమయంలో నిశ్శబ్దంగా ఉండాలి వంటివి అవి. ఇతర ముస్లిములకు ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు పలకాలు. అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్. లాఇలాహ ఇల్లల్లాహ్ వాల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్ వాలిల్లాహిల్లహమద్ అంటూ తక్‌బీర్ మంద్రంగా జపిస్తూ ఈద్ ప్రార్థనలకు సాగాలి, ప్రార్థనా ప్రదేశంలో కూడా ఇమామ్ కార్యకలాపాలు ప్రారంభించేలోగా ఈ తక్‌బీర్ జపించాలి. ప్రార్థనా ప్రదేశానికి ఇంటి నుంచి వెళ్ళడానికి ఒకదారిలోనూ, వెనుదిరిగి రావడానికి మరోదారిలోనూ నడవడం విధాయకం. పండుగ నాడు మహిళలు కూడా సలాత్ చేయడం సంప్రదాయం. సాధారణంగా ప్రార్థనలకు ముస్లిములను పిలుస్తూ ఆధాన్, ఇఖమా వంటి పిలుపులు అందిస్తారు, అయితే ఈద్ ప్రార్థనలకు అలాంటి పిలుపు ఉండదు.

**రోజా చేసేవారికి ఈ నియమాలు తప్పనిసరి:**

ఉపవాసం ఉండే వారు ప్రతిరోజూ కచ్చితంగా ఐదుసార్లు ప్రార్థన చేయాలి.


రోజులో ఒక్కరికైనా 'జకాత్' అంటే దానం చేయాలి.

చెడు ఆలోచనలకు దూరంగా ఉండి అల్లా పై విశ్వాసం ఉంచాలి.

అస్యతాలు మాట్లాకూడదు. ఎవరితో గొడవలు పడకూడదు.


## ఈద్ ఉల్ ఫితర్ రంజాన్ కోసం ఏర్పాట్లు పూర్తి

### నేడు జరిగే రంజాన్ పండుగకు అన్ని ఏర్పాట్లుపూర్తి చేశాం : ఈద్గాహ్ కమిటీ



**కొండమల్లేపల్లి, మార్చి 30 జనంసాక్షి :** నేడు ఈద్గాహ్ వద్ద జరిగే ఈద్ - ఉల్ - ఫితర్ ప్రత్యేక నమాజ్ కోసం ఏర్పాట్లు పూర్తి చేశామని దేవరకొండ ఈద్గాహ్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ అజీమోద్దీన్, మహ్మద్ ఇలియాస్ పటేల్, మొహమ్మద్ షబ్బీర్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం ఉదయం 9 గంటలకు ఈద్గాహ్ వద్ద ప్రత్యేక నమాజ్ ఈద్ ఉల్ ఫీతర్ ఉంటుందన్నారు. ఈద్గా వద్ద త్రాగునీరు, వజూ నీరు కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయని, వృద్ధులు వికలాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఈద్గాహ్ వద్ద పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలో తమతమ వాహనాలను పార్క్ చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. బందోబస్తులో ఉన్న పోలీస్ వారికి పూర్తి స్థాయిలో సహకరించాలని తెలిపారు, నమాజ్ కు వచ్చే వారు తమ వెంట జానిమాజ్ తీసుకోరావాలని ఈ సందర్భంగా కమిటీ కోరింది. అదేవిధంగా ఈద్గాహ్ వద్ద నమాజ్ అందనివారికి 9 : 30 గంటలకు నగరంలోని జామియా మస్జిద్ లో ఏర్పాట్లు చేశామన్నారు. ఒకవేళ పండుగ రోజు వర్షం కురిస్తే నగరంలోని ప్రధాన మసీదులైన మక్కా మస్జీద్, జామియా మస్జీద్, అఖ్సా మస్జీద్, లలో ఉదయం 9 : 00 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయని తెలిపారు. ప్రకటన విడుదల చేసిన వారిలో కమిటీ సభ్యులు మహ్మద్ షబ్బీర్ అహ్మద్, మహ్మద్ అబ్దుల్ ఖదీర్, సయ్యద్ అజీజ్, మహ్మద్ షకీల్, సయ్యద్ దస్తగిర్, మహ్మద్ ముజీబ్, మహ్మద్ సలీం, ఎస్ కె బురాన్, ఖాజా మొయియొద్దీన్, మహ్మద్ షబ్బీర్, ఎస్ కె. మంజూర్, యండి జాఫర్, యండి ఆఫ్రోజ్, మహ్మద్ ఖైసర్, ఎస్ కె ఇల్యాస్ బాబా లతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 ఫలితాలలో సుజాత కు రాష్ట్ర 27 ర్యాంక్



**కల్లూరు మార్చి 30(జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్రపబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1 ఫలితాల్లో కల్లూరు మండల పరిధిలోని పేరు వంచ గ్రామానికి చెందిన మంచాల సుజాత ఎస్సీ సామాజిక వర్గంలో 11వ ర్యాంకు సాధించగా రాష్ట్రస్థాయిలో 27 ర్యాంకు సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. మంచాల అంజయ్య కుమార్తె టీజీ పీఎస్ సీ ఉద్యోగం సాధించడంతో పలువురు అభినందించారు.

# ప్రజలందరికి రంజాన్ ఈద్ ముబారక్ తెలిపిన హౌస్ ప్లానర్ ఫయాజ్



కొండమల్లేపల్లి, మార్చి 30 (జనంసాక్షి) : ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని అల్లా దీవెనలతో ప్రజలకు ప్రపంచ మానవాళికి సకల శుభాలు కలగాలని సమస్త ప్రజానీకానికి రంజాన్ ఈద్-ఉల్-ఫితర్ ఈద్ ముబారక్ తెలిపిన దేవరకొండ నియోజకవర్గ హౌస్ ప్లానర్ షేక్ ఫయాజ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని అన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని మనుషులలోని చెడు భావనలు, అధర్మాన్ని, ద్వేషాన్ని, రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అన్నారు. రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని ఇది ఇస్లాంలో ఐదు ప్రధాన స్థంబాలలో ఒకటైన ఉపవాస దీక్ష రోజా నెల అన్నారు. ముస్లిం సోదరులు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు నిద్ర, ఆహారం, నీరు, సంపాదన ఇతర అనేక విషయాలను త్యజించి కఠోర కఠిన ఉపవాస దీక్షలు చేశారని ఇది కేవలం భౌతిక త్యాగమే కాకుండా, ఆధ్యాత్మిక స్వచ్ఛత, మనోనిబ్బరత, దైవభక్తి, శాంతి, సహనం అనే విలువలను బలోపేతం చేస్తుందన్నారు. పవిత్ర మాసంలో ఖురాన్ పఠనం, తరావీ నమాజ్, దానం జకాత్, సామాజిక సేవా కార్యక్రమాలు ఎక్కువగా నిర్వహించారాని రంజాన్ ముగిసిన అనంతరం ఈద్-ఉల్-ఫితర్ పండుగను ముస్లిం సోదరులు ఎంతో వైభవంగా జరుపుకుంటారన్నారు. రంజాన్ మాసం అనేది శాంతి, ఐక్యత, సామాజిక సౌభ్రాతృత్వం ప్రేరేపించే కాలం అని తెలిపారు. మత సామరస్యం, ప్రేమ, పరస్పర సహకారం వంటి విలువలను రంజాన్ మాసం గుర్తు చేస్తుందని వ్యాఖ్యానించారు. ముస్లిం సోదరులు రంజాన్ పవిత్ర మాసాన్ని సంప్రదాయబద్ధంగా పాటించారని సమాజంలో శాంతి నెలకొనేలా ప్రార్థనలు నిర్వహించరన్నారు. ఖురాన్ పఠనం, ఉపవాస దీక్షలు, తారవీ ప్రార్థనలు, దానధర్మాలు, మతపరమైన ఆచారాలు పూర్తి చేసుకొని ఎంతో సంతోషంగా ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు శాంతి, ఐక్యత, ఆరోగ్యం, ధనం, మంచి జరగాలని ఆశిస్తూ సమస్త ప్రజానీకానికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.




## అనంతగిరిలో బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

కోదాడ,జనంసాక్షి: హుజూర్ నగర్ లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలంలో బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు.బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి,ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య బోస్ తో పాటు ముఖ్య నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతలను గొంతునొక్కే ప్రయత్నం చేయడం హేయమైన చర్య అని అన్నారు.అరెస్ట్ అయిన వారిలో అమీనాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు,సీనియర్ నాయకులు బెల్లంకొండ ఏడు కొండలు ఉన్నారు.

# చలివేంద్రం కేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం

**పేద ప్రజలకు పాల్వాయి వెంకట్ రెడ్డి అన్నివేళలా సేవలు చేయడం గొప్ప విషయం**

**మాజీ ఎంపీపీలు వంగాల ప్రతాప్ రెడ్డి,తేర సత్యనారాయణ రెడ్డి**




పి.ఏ.పల్లి,మార్చి 30,(జనంసాక్షి) సూర్య హాస్పిటల్ ఎండి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రం కేంద్రాలు ఏర్పాటు చేయడం గొప్ప సేవ అని మాజీ ఎంపీపీలు వంగాల ప్రతాప్ రెడ్డి,తేర సత్యనారాయణరెడ్డి,పి.ఏ.సి.ఎస్ చైర్మన్ తేర మణిపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్మటి సతీష్ రెడ్డిలు కొనియాడారు.ఉగాది పర్వదినం సందర్భంగా మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్,పి.ఏ.పల్లి లో సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి తన సొంత నిధులతో పేద ప్రజల కోసం వేసవి దాహం తీర్చడానికి చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరికీ విశ్వవసు నామ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.మండలంలో ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.మండల కేంద్రంలోని పార్కు ప్రదేశం చాలా సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉందని గ్రామస్తులు తన దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి తన సొంత ఖర్చులతో కంప చెట్లను,పిచ్చి మొక్కలను తొలగించి అట్టి ప్రదేశాన్ని ప్రజలందరూ ఉపయోగపడే విధంగా క్రీడా ప్రాంతంగా ఏర్పాటు చేయడం జరిగింది.యువకులు ప్రజలందరికి కోసం వాలీబాల్,సెటిల్ బ్యాటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు వాటికి సంబంధించిన సామాగ్రిని కూడా ప్రజలకు ఆయన బహుకరించారు.ఈ క్రీడా సామాగ్రి గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొర్ల సైదమ్మ శ్రీనివాస్, గణపురం శంకర్,బొల్లిగొర్ల కొండలు,ఎర్ర ముత్తయ్య,గొర్ల వెంకటయ్య,బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు బొద్దుపల్లి మహేందర్,వంగాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాండు నాయక్,సంకు జానా రెడ్డి, వీరమల్ల సతీష్,బుయ్య కోటేష్ ముదిరాజ్,పేర్ల లక్ష్మయ్య,పోతేం గోవర్ధన్,బొల్లిగొర్ల కోటేష్,ధర్మాపురం మల్లేష్,పోతేం శంకర్,చల్ల అన్వేష్,చిట్టిమల్ల శివ శంకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టు అప్రజాస్వామికం..

**మాజీ కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జి**

నాగార్జునసాగర్,మార్చి 30(జనంసాక్షి): ఆదివారం హుజూర్ నగర్ నియోజకవర్గంలోని మట్టపల్లి గ్రామానికి వస్తున్నటువంటి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా నందికొండ మున్సిపాలిటీలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ హిరేకార్ రమేష్ జి అన్నారు. ఇలాంటి అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అరెస్టులతో భయపడేది లేదని అన్నారు. 2009 నుండి 2014 వరకు మమ్మల్ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టులు అక్రమ కేసులతో నానా ఇబ్బందులకు గురి చేసిందని అయినా భయపడకుండా తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో నిలబడ్డామని ఆయన అన్నారు. మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాంక మళ్ళీ అదే పద్ధతిని కొనసాగిస్తుందని మండిపడ్డారు. కెసిఆర్ ప్రభుత్వం వచ్చేవరకు ప్రజల తరఫున ఎలాంటి ఉద్యమాలు చేయడానికి అయినా నందికొండ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉంటుందని అన్నారు. అరెస్ట్ చేసినవారిలో కాంపల్లి రామస్వామి, పిట్ట సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నేనుంటా..

**కుందూరు జయవీర్ రెడ్డి**



నాగార్జునసాగర్,మార్చి 30(జనంసాక్షి) కష్ట కాలంలో తన వెంట నడిచిన కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నేనుంటానని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు.నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీకి చెందిన యువజనకాంగ్రెస్ కార్యకర్త రోషన్ శనివారం జరిగిన బైక్ ప్రమాదంలో కాలు విరగడంతో మిర్యాలగూడ అపోలో రీచ్ హాస్పిటల్ లో ఆపరేషన్ నిమిత్తం జాయిన్ అయిన విషయం యూత్ కాంగ్రెస్ నాయకుడు పగడాల నాగరాజు,ఖాసిం ద్వారా తెలుసుకున్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ఆదివారం ఉదయం మిర్యాలగూడలోని అపోలో రీచ్ హాస్పిటల్ లో రోషన్ ను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అపోలో రీచ్ డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు.కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని తన వెంట నడిచిన కార్యకర్తలకి జానారెడ్డి కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఆయన వెంట మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్), ఎమ్మెల్సీ శంకర్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు పగడాల నాగరాజు, ఉపేందర్ రెడ్డి,అనుముల మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ కాసిం, శివ తదితరులు పాల్గొన్నారు.

పి.ఏ.పల్లి మండలం అజ్మాపురం గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది అయిన సన్నాయిల ఉమామహేశ్వర్ దేవరకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా రెండవసారి ఎన్నికైన సందర్భంగా ఆయన నివాసంలో వారికి స్వీట్ తినిపించి,శాలువాతో సన్మానించారు. సన్మానించిన వారిలో తూటిపల్లి నాగేష్,ధర్మాపురం అమరేందర్,గిరి శేఖర్ గౌడ్,పిట్టల శివ,సిద్ధు,దామోదర్ ఉన్నారు.

పి.ఏ.పల్లి @ జనంసాక్షి



# లాభసాటి పంట ఆయిల్ పామ్ వైపు
# రైతులు దృష్టి సారించాలి

**ఆయిల్ పామ్ పంటకు మద్దతు**
**ధర కల్పించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి**
**ఆగస్టు 15 నాటికి జాతీయ రహదారి పనులు పూర్తి**
**రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
**వేంసూరు మండలం కల్లూరు గూడెంలో నూతన ఆయిల్ పామ్ కర్మాగారానికి శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

**కల్లూరు మార్చి 30(జనంసాక్షి)**
వర్షాలతో సంబంధం లేకుండా ఖమ్మం జిల్లా రైతులు జూన్ నెలలో గోదావరి జలాలతో సాగు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటు న్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఆదివారం వేంసూరు మండలం కల్లూరుగూడెంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, టి.జి. ఆయిల్ ఫెడ్ ఎండి యాస్మిన్ బాషా, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డిలతో కలిసి నూతన ఆయిల్ పామ్ కర్మాగార పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి ప్రతి పనికి ఆటంకాలు ఎదురవుతాయని, ఆయిల్ ఫెడ్ నుంచి ఇచ్చే ఏ మొక్కలు కూడా కల్తీవి లేవని, నర్సరీ దశలోనే కల్తీ మొక్కలు కనిపెట్టడం జరుగుతుందని అన్నారు.




ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సత్తుపల్లిలో అభివృద్ధి పనులు ప్రత్యేక శ్రద్ధతో చేపట్టడం జరుగుతుందని అన్నారు. వేంసూరు మండలంలో రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో గతంలో ఎన్టిఆర్ కాలువ పూర్తి చేశామని అన్నారు. రాజీవ్ లింక్ కాలువ పూర్తి చేసి వైరా నియోజకవర్గ పరిధిలో సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు అందించామని అన్నారు. జూన్ నెలలోపు సత్తుపల్లి ప్రాంతానికి గోదావరి జలాలు తీసుకొని వస్తామని, నాగార్జున సాగర్ నిండకపోయినా గోదావరి నీటితో వేంసూరు మండల చెరువులు నింపుతామని అన్నారు. వర్షాలతో సంబంధం లేకుండా ఖమ్మం జిల్లాలో 10 లక్షల ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు అందేలా సీతారామ ఎత్తిపోతల పథకం నీటి సరఫరా చేసేందుకు పెండింగ్ పనులకు సవరించిన అంచనాలను సీఎం ఆమోదించారని అన్నారు.

జాతీయ రహదారుల, ఆయిల్ పామ్ పంటల వృద్ధి ఖమ్మం జిల్లాను చూసి ఇతర జిల్లాలు నేర్చుకోవాలని అన్నారు. ఖమ్మం నుంచి 33 నిమిషాలలో సత్తుపల్లికి వచ్చేలా కల్లూరు, వేంసూరు జాతీయ రహదారి ఎగ్జిట్ ఏర్పాటు చేశామని, ఆగస్టు 15 నాటికి ఈ పనులు పూర్తి అవుతాయని అన్నారు.

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ గత ప్రభుత్వ పథకాలు కొనసాగిస్తూ రైతుల ఖాతాలలో 33 వేల కోట్లను సీఎం రేవంత్ రెడ్డి జమ చేశారని అన్నారు. రైతు భరోసా భవిష్యత్తులో ఇచ్చిన హామీ మేరకు చేస్తామని అన్నారు. పంటల భీమా పథకం త్వరలోనే ప్రభుత్వం ప్రారంభిస్తుందని, ఎటువంటి కారణాలతో పంట నష్టపోయినా పరిహారం అందేలా కృషి చేస్తామని అన్నారు.

ఆయిల్ పామ్ పంటకు గిట్టుబాటు ధర 21 వేలు దాటే విధంగా అధికారులు కృషి చేయాలని మంత్రి సూచించారు. హార్టికల్చర్ వ్యవసాయ సాగు వైపు రైతులు దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. ఈ సంవత్సరం ఎక్కువ ఆయిల్ పామ్ పంట సాగు ప్రారంభమైందని, రాబోయే 10 సంవత్సరాలలో 20 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు చేయాలని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ పంటకు కరువు, వరదలతో ఇబ్బందులు లేవని, 3 సంవత్సరాలలో పంట వచ్చే మొక్కలు అందిస్తున్నామని, రైతులు ఆలోచించి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, పంట సాగు పెరిగే కొద్దీ అవసరమైన ఫ్యాక్టరీలను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీతో రైతులకు మంచి రేటు లభిస్తుందని, గతంలో కూడా ఈ ఫ్యాక్టరీ ప్రైవేట్ పరం కాకుండా కాపాడామని అన్నారు. ఆయిల్ పామ్ పంటకు సైతం కనీస మద్దతు ధర ప్రకటించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వస్తామని అన్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ,లి రైతులకు లాభం జరగాలనే ఉద్దేశంతో ఆయిల్ పామ్ పంటను మంత్రి తుమ్మల ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వేంసూరు మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నారని, కల్లూరుగూడెం గ్రామంలో ఏర్పాటు చేసే ఫ్యాక్టరీ వచ్చే ఉగాది నాటికి పూర్తి అవుతుందని, నేరుగా 100 నుంచి 200 మంది యువతకు ఉపాధి లభిస్తుందని, పరోక్షంగా వేలాది రైతులకు మేలు జరుగుతుందని అన్నారు.ఆయిల్ పామ్ పంటకు ప్రభుత్వం అనేక రకాల సబ్సిడి అందిస్తుందని, 4 సంవత్సరాల కాలంలో దాదాపు 50 వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం చెల్లిస్తుందని, తక్కువ నీటితో పంట పండుతుందని, ఎకరం పంటతో లక్షల రూపాయలు సంపాదించవచ్చని, మొదటి నాలుగు సంవత్సరాల పాటు అంతర్ పంటల సాగు చేయవచ్చని, రైతులంతా ఆలోచించి లాభసాటి ఆయిల్ పామ్ వైపు దృష్టి సారించాలని అన్నారు.సీతారామ ప్రాజెక్టు క్రింద యాతాలకుంట టన్నెల్ పనులు వేగవంతం చేయడంలో మంత్రి తుమ్మల కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే దగ్గర మనకు ఉపయోగపడేలా 2 ఎగ్జిట్ లు ఏర్పాటు చేశామని అన్నారు. బుగ్గపాడులో ఫుడ్ పార్క్ నిర్మాణం పూర్తి చేశామని, త్వరలోనే అక్కడ కంపెనీల ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని అన్నారు.టి.జి.ఆయిల్ ఫెడ్ ఎండి యాస్మిన్ బాషా మాట్లాడుతూ,లి ఉగాది పర్వదినం సందర్భంగా 4వ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని అన్నారు.



గంటకు 15 నుంచి 60 మెట్రిక్ టన్నుల గెలల క్రషింగ్ సామర్థ్యంతో 102 కోట్ల రూపాయల అంచనాతో అధునాతన ఆయిల్ పామ్ కర్మాగారం ఏర్పాటుకై ప్రణాళికలు రూపొందించామని, ఈ పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసామని అన్నారు.

ఖమ్మం జిల్లాలో ఇప్పటికే 30 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతుందని, సంవత్సరానికి 60 వేల మెట్రిక్ టన్నుల ఆయిల్ పామ్ దిగుబడి వస్తుందని, ఇది భవిష్యత్తు రోజుల్లో లక్షా 50 వేల మెట్రిక్ టన్నులకు చేరుతుందని అన్నారు. అత్యున్నత టెక్నాలజీతో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం వల్ల మంచి దిగుబడి సాధ్యం అవుతుందని అన్నారు.మన రాష్ట్రంలో ఇప్పటి వరకు 65 వేల మంది రైతులను ఒప్పించి 2 లక్షల 50 వేల ఎకరాల సాగు ఆయిల్ పామ్ క్రింద తీసుకుని వచ్చామని అన్నారు. ప్రతి రైతుకు పొలం దగ్గర నుంచే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ కంపెనీలు పంట కొనుగోలు చేసేందుకు చట్టబద్దత కల్పించామని, 3 రోజులలో డబ్బులు రైతుల ఖాతాలలో జమ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్, వ్యవసాయ, మార్కెటింగ్, ఉద్యానవన శాఖల అధికారులు, తెలంగాణ, ఆంధ్రా ఆయిల్ పామ్ అధ్యక్షులు, ప్యాక్స్ డైరెక్టర్ లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రగా భద్రాచలం తరలి వెళ్ళిన భక్తులు

**కల్లూరు మార్చి 30(జనం సాక్షి)**
కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామం చెందిన పలువురుయాదవ భక్తబృందం భక్తులు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దర్శనానికి పాదయాత్ర గా ఆదివారం తరలి వెళ్లారు.యాదవ్ భక్త బృందంనికి మార్గం మధ్యలోబూర్గుడెం ముత్యాలమ్మా టెంపుల్ వద్ద పేరు వంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసర మోహన్ రెడ్డి ,నిర్మల దంపతులు భక్త బృదానికి భోజనం, శీతలపానీయాలు ఏర్పాటు చేశారు .అందరూ క్షేమంగా వెళ్లి దైవ దర్శనం చేసుకుని క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమం లో పరిమి భరత్, గోపాలరావు,కోట బన్నీ,కొండపల్లి మురళి,ఆవుల తిరుపతి రావు, బడుగు వెంకటేశ్వరావు,పాశం శ్రీనివాస్ రావు,సాత్విక్, పాల్గొన్నారు

